19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 12 మార్చి 2025 పేజీలు : 8

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

- జగిత్యాలలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి
- మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 11:** ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని, జగిత్యాలలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల పరిసరాల ప్రాంతాల్లో -2లో

### ఆలయంలో

## బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు





రామ కిష్టయ్య సంగన భట్ల... ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన కళ్యాణోత్సవ వేడుకలలో భాగంగా మంగళ వారం ఉదయం దేవస్థానంలో సాంప్రదాయ ప్రత్యేక పూజలొనరించారు. దేవస్థానం ఎసి ఈ ఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమా చార్య, వేద పండితులు రమేశ శర్మ, నంబి శ్రీనివాసా చార్య, నేరెళ్ళ శ్రీనివాసా చార్య, రమణా చార్య, నరసింహ మూర్తి, వామన్,కిరణ్, వంశీ, విజయ్, మోహన్, తదితర అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో ఉదయం మునుముందుగా ధ్వజారోహణం, ఉత్సవ సందర్భంగా ప్రత్యేక గరుడ స్థంభ పునఃప్రతిష్ఠ, రుక్, యజుర్, సామాధర్వణ వేదాలతో, నలు వైపులా వేద పురుషుల ఆవాహనం, అష్ట దిక్పాలకుల ఆహ్వానం, శేష గద్యము, గరుడ గద్యము, మహా సంకల్పం, అష్ట దిగ్బలులు, బలిహరణాలు, , అన్న ప్రాణ మనో విజ్ఞానా నంద మయముచే సంతానాభిలాషులకు -2లో

## కేటీఆర్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు

### -రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 11 :** కేటీఆర్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి అని రాష్ట్ర ఐటీ కి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏదో బట్ట కాల్చి మాపై వేయడం వివేకం అనిపించుకోదు. పదేళ్లు ఒక మంత్రిగా పని చేసిన మీరు హుందాగా వ్యవహరించాలి అని హితవు పలికారు. లేదంటే ప్రజల్లో మీరే చులకన అవుతారు అని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత మీకే దక్కుతుందని పేర్కొన్నారు." టీడీఆర్" విషయంలో మాపైన లేని పోనీ నిందలు వేస్తున్నారు. దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో అక్రమాలు జరిగిందే మీ హయాంలో అని మర్చిపోయారా స్పష్టం చేశారు..? ఓ వైపు అభివృద్ధి... మరో వైపు సంక్షేమంపై దృష్టి సారిస్తూనే దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాం అన్నారు.రాష్ట్రాభివృద్ధిలో కలిసి వచ్చే వారిని మేం కలుపుకపోతాం. మాకేలాంటి భేషజాలు లేవు అన్నారు.అసెంబ్లీ సమావేశాలను హుందాగా నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. అసెంబ్లీకి రండి. రాష్ట్రాభివృద్ధి కోసం మీ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వండి. వాటిని మేం మనస్ఫూర్తిగా స్వీకరిస్తాం అని అన్నారు. ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా జీహెచ్ఎంసీని దివాళా తీయించారు అన్నారు.భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తాం. మెట్రో ను విస్తరిస్తాం తెలిపారు. ఉప్పల్ – ఘట్కేసర్ మధ్య ఐటీ కారిడార్ ను అభివృద్ధి చేయడం జరుగుతుందని శ్రీధర్ బాబు అన్నారు.లి పేదలకు ఇబ్బంది కలుగకుండా... వారికి నష్టం జరగకుండా మూసీ ప్రక్షాళన చేపడతాం అన్నారు. సాంకేతిక సమస్యలను అధిగమించి "ఉప్పల్ – నారపల్లి" ఫ్లైఓవర్ పనులను త్వరగా పూర్తి చేస్తాం. ఉప్పల్ లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తాం అన్నారు. వేసవిలో హైదరాబాద్ లో మంచి నీటికి కొరత ఏర్పడకుండా యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేశాం.ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్ కు రాకుండా... కాలుష్య నివారణకు అన్ని ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### మహిళా ఉద్యోగులు

## ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### -కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 11 :** ఇంటి పనులతో పాటు ఉద్యోగ బాధ్యతల్లోనూ కీలకపాత్ర పోషిస్తున్న మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని టిఎన్జీవో భవన్లో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించారు. ఈ క్యాంపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ పనులతో పాటు ఉద్యోగ జీవితంలో తీరిక లేకుండా ఉంటారని అన్నారు. కచ్చితంగా వారు ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళ ఉద్యోగులు కూడా ఈ పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. సుమారు 50 వేలు ఖరీదు చేసే 45 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకం గా ఉద్యోగుల కోసం ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ బిపి పరీక్ష చేయించు కున్నారు. మహిళా ఉద్యోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. టీజీవో అధ్యక్ష కార్యద ర్శులు కాళీ చరణ్, రవీందర్ రెడ్డి, టీఎ న్జీవో అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో పోలీస్ బ్యాండ్ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది



### -జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 11:** భావోద్వేగాలకు తగ్గట్టుగా సంగీత భానులను వినిపించే పోలీస్ బ్యాండ్ పోలీసు శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన భాగంగా నిలుస్తుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ బ్యాండ్ సిబ్బంది కి స్పోర్ట్ డ్రెస్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కవాతు ఉత్సాహంగా నిర్వహించడంలో బ్యాండ్ ప్రాముఖ్యత చాలా అవసరమని, పోలీస్ బ్యాండ్ పోలీసు శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన భాగంగా నిలుస్తుందని, ఇది కేవలం సంగీత బృందంగా కాకుండా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో జరిగే అధికారిక వేడుకలు అయన స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, అమరవీరుల దినోత్సవం, పోలీసు పరేడ్‌లు, గౌరవ వందన కార్యక్రమాల్లో పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బందితో పోలీస్ బ్యాండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ బ్యాండ్ పనితీరు ప్రశంసనీయంగా ఉందని ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం అదనపు ఎస్పీ బీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, బ్యాండ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన వ్యక్తి అరెస్టు

**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 11 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ ను అవమానించిన వ్యక్తి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల రూరల్ సీఐ వై.కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం నగునూరు గ్రామానికి చెందిన ఇత్తడి రఘు అనే వ్యక్తి మార్చి 7న అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపర్చడాని, గ్రామస్తుల ఫిర్యాదుతో విచారణ చేపట్టామని. నిందితుడైన ఇత్తడి రఘును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాని వివరించారు.

## టౌన్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 11:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు వన్ టౌన్ బిల్లా కోటేశ్వర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, ఉమెన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### గంగారాం పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించిన కలెక్టర్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 11 :** ప్రమాదవశాత్తు మరణించిన 17 వ బెటాలియన్ కమాండెంట్ గంగారాం పార్థివదేహానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు కమాండెంట్ మృతిపట్ల సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సంతాపం ప్రకటించారు, కామాండెంట్ పార్టివా దేహం పై పుష్పగుచ్ఛముంచిబిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య నివాళులు అర్పించారు, పోలీసు శాఖ కు ఉన్నతంగా సేవలందిస్తున్న గంగారాం లిఫ్ట ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# ఆలయంలో బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు

**మొదటి పేజీ తరువాయి....**గరుడ దేవానుగ్రహానికై ప్రసాద వితరణ ఆది కార్యక్రమాలను సనాతన పద్ధతిలో నిర్వహించారు.

**జానపద గీతాలతో, భక్తజన సందోహంతో కిటకిటలాడిన ధర్మపురి క్షేత్రం**

ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నర సింహ (ఉగ్ర, యోగానంద, శ్రీ వెంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన కళ్యాణ మహెూత్సవ సందర్భంగా మంగళ వారం ధర్మపురి పట్టణం భక్తజన సందోహంతో కిటకిట లాడింది. "తడి బట్ట స్నానాలయ్యో నరసయ్యా, నీ గుళ్ళో పూజలయ్యో, చంకనా పాప లయ్యో నరసయ్యా, నెత్తిమీద ముళ్ళాలివిగో: గండి దాటి మేమొస్తిమో నరసయ్యా, గట్టెక్కించి మమ్ము దోలవో" అంటూ జానపద బాణీలలో రాష్ట్ర, సుదూర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తుల భగవన్నామ స్మరణలతో, గీతాలాపనలతో క్షేత్రం మారు మోగింది. ఔరంగాబాద్, చంద్రాపూర్, నాందేడ్ లాంటి సుదూర ప్రాంతాల నుండి ప్రత్యేక మరియు ఆర్టీసి బస్సులలో ప్రాచీన వంశ పారంపర్య ఆచార క్రమంలో వచ్చిన అసంఖ్యా క భక్తులు పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, కళ్యాణానికి దైవాల దర్శనార్థం బారులు తీరి వేచి నిలుచున్నారు. కళ్యాణోత్సవ సందర్భంగా దేవస్థానంలోని ప్రధానాలయాలలో పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పూజలు, నిత్య ధ్వజారోహణాది కార్యక్రమాలను వేద పండితులు రమేశ శర్మ సంబంధిత ఆలయాల అర్చకులు, దేవ స్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించారు. దేవస్థానంలో తాత్కాలిక టెంట్లు, క్యూలైన్లు విద్యుత్ దీపాలు, వివిధ స్టాల్సును ఏర్పాటు చేశారు. జగిత్యాల ఆర్టీసీ డిపో శిబిరం పక్షాన వివిధ డిపోల నుండి నడిపిన ఆర్టీసి బస్సులను రద్దీకి అనుగుణంగా క్రమ బద్ధీకరించారు. మున్సిపల్ కమిషనర్ పక్షాన భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ దర్శకత్వంలో డీఎస్పీ రఘు చందర్, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నరసింహా రెడ్డి, పర్యవేక్షణలో ఎస్ ఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగకుండా బందోబస్తు నిర్వహించారు.

**పట్టు వస్త్రాలు సమర్పించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రేయోగానంద. ఉగ్ర లక్ష్మీనరసింహ, శ్రీవెంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామి వారల కళ్యాణ మహెూత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పక్షాన జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ దంపతులుపట్టు వస్త్రాది కానుకలను సమర్పించారు. 13 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్స వాల సందర్భంగా దేవస్థానానికి చేరుకున్న జిల్లా కలెక్టర్, దేవ స్థానం ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, ముఖ్య అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ళ శ్రీనివాసాచార్యులు, ఆస్థాన వేద పండితులు రమేశ్ శర్మ, అర్చకులు సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్థానిక ఇసుక స్థంభ ప్రవేశ ప్రదేశం నుండి దేవస్థానం వరకు మంగళ వాద్యాలు తోడురాగా సాంప్రదాయ దుస్తులు ధరించిన కలెక్టర్ పట్టు వస్త్రాలను తలపై పెట్టుకుని నడిచి వెళ్ళారు. ప్రధాన దైవమైన యోగానంద నారసింహాలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజాదికాలలో పాల్గొన్నారు. కలెక్టర్ తో పాటు ఆర్డీఓ మధుసూదన్, తహసీల్దార్ కృష్ణ చైతన్య, సి ఐ రాం నరసింహా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తదితరులు వెంట ఉన్నారు. అన్ని ఆలయాలలో దైవ దర్శనాలు చేసుకుని, పట్టు వస్త్రాలు సమర్పించారు. కలెక్టర్ ను స్వామి, అమ్మవార్ల శేషవస్త్ర సన్మానితులు గావించి, ప్రసాదం అందజేశారు. అర్చకులు, పండితులు వైదికాశీస్సులు గావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

ఉచిత అన్నదానం ప్రారంభం బ్రహ్మోత్సవాల సందర్భంగా, టి టి డి ధర్మశాలలో దేవస్థానం పక్షాన భక్తుల, యాత్రికుల సౌకర్యార్థం బ్రహ్మోత్సవ విశేష ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించగా, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, దేవస్థానం ఎసిఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. భక్తులకు వడ్డన చేశారు. రైస్ మిల్లర్లు, వర్తక వ్యాపార ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. అన్నదానానికి ఎమ్మెల్యే 20,016 రూపాయల విరాళాన్ని అందజేశారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

**మొదటి పేజీ తరువాయి....** ఇసుక క్వారీలు లేకపోవడంతో ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, గతంలో రామాలయం వద్ద ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసి నిర్వహణ లోపంతో మూసివేశారని గుర్తు చేశారు. నిర్మాణ రంగానికి ఇసుక అందుబాటులో తీసుకరావాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ధర్మశాల స్థలంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసి నిర్మాణ రంగానికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా. ఇసుక డంపులను అరికట్టడంలో జిల్లా కలెక్టర్, యంత్రాంగం చొరవ అభినందనీయమన్నారు. రైతులు వరికి ప్రత్యామ్నాయంగా సాగు చేసే మొక్కజొన్నకు గతేడాది రూ.2500 పైగా ధర ఉందని, మొక్కజొన్న మార్కెట్కు చేరుకునే సమయానికి రూ.2000లకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, మొక్కజొన్న, కందులకు మద్దతు కల్పించేందుకు ప్రభుత్వం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్రెడ్డికి లేఖ రాసినట్లు తెలిపారు. పసుపుబోర్డు ఏర్పాటుతో మద్దతు ధర లభిస్తుందని రైతుల ఆశిస్తే పసుపు ధర మరింత తగ్గిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని మద్దతు ధర కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లను సామాజిక కోణంలో ఎంపిక చేశారని భావిస్తున్నానని, తనకు పదవితో సంబంధం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని పేర్కొన్నారు.నాయకులు బండ శంకర్, కల్లెపెల్లి దుర్గయ్య, జిల్లా ఆర్టిఏ సభ్యులు కమటాల శ్రీనివాస్. భీరం రాజేష్, ఎంఏ. భారీ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా ధర్మపురీశుల కళ్యాణం

రామ కిష్టయ్య సంగన భట్ల.

దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమై నదిగా, రాష్ట్రంలో పేరెన్నికగన్న గోదావరీ తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో, శని వారం రాత్రి శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీనారసింహ వేంకటేశ్వర స్వాముల కళ్యాణ మహెూత్సవ వేడుకలు వైభవోపేతంగా, కన్నుల పండువగా జరిగాయి. స్థానిక దైవాల బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ముగ్గురు ఇలవేలుపుల కళ్యాణత్సవాల సందర్భంగా సాయంత్రం గోధూళి శుభ ముహూర్తంలో సర్వాంగ శోభితంగా తీర్చి దిద్దిన గోదావరీ తీరస్త, శ్రీ మఠం



స్థలంలో, ప్రప్రథమంగా నూతన నిర్మిత కళ్యాణ వేదికపైకి ఆలయాలనుండి స్వాముల ఉత్సవ మూర్తులను వేదమంత్రోచ్చారణల మధ్య, మంగళ వాద్యాలతో భక్తజనం తోడురాగా కొని తెచ్చి ఆసీనుల గావించారు. సాంప్రదాయ రీతిలో యజ్ఞోప వీత ధారణ, రక్షా గోత్రనామ ప్రవరలు, కన్యాదానం, మంగళా ష్టకములు, గూడజీర ధారణ, అక్షతారో పణాది కార్యక్రమాలను విధి విధానంగా నిర్వహించారు. ప్రభుత్వ పక్షాన కలెక్టర్ సత్య ప్రసాద్, పురపాలక సంఘం పక్షాన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది, తదితరులు వేరువేరుగా స్వాములకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, కట్నకానుకలను సమర్పించారు. చిల్వా కోడూరుకు చెందిన గందె సుదర్శనరావు, వెంగళాపురం గందె ధర్మారావు, కాంతారావు, గుళ్ళ కోటకు చెందిన గంపుల లక్ష్మీ నర సింహారావు కుటుంబీకులు దైవ కళ్యాణానికి తలంబ్రాలు, మట్టెలు, మంగళ సూత్రాలను వంశపారం పర్య ఆచార నేపథ్యంలో కానుకలుగా సమర్పించారు. దేవస్థానం ఎసి,ఈఓ శ్రీనివాస్, పర్యవేక్షణలో యజ్ఞాచార్యులు పురుషోత్తమా చార్య, వేద పండితులు రమేష్ శర్మ, సంబంధిత అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణోత్సవానికి అశేష భక్తులు





# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయం

- కొలిచినవారికి కొంగు బంగారంగా నిలుస్తున్న స్వామివారు
- రాతికట్టడాలతో అతి పురాతన ఆలయంగా ప్రసిద్ధి
- నేటి మొదలు మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు
- జాతర ఏర్పాటు పనుల్లో ఆలయ కమిటీ సభ్యులు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (11) :** దాదాపు ఐదు వందల సంవత్సరాల కాలం నాటి ఆలయాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఆలయం రాతితో ఏర్పాటు చేయబడి ఆలయ గర్భాలయం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామివారి మూలవిరాట్ ముడుమిటర్ల పోడవుతోపాటు స్వామివారి కుడి భాగాన గోదాదేవి అమ్మవారి రెండుమిటర్ల, స్వామివారి ఎడమ భాగాన రామనుజులవారి రాతి విగ్రహాలు కొలువుదీరి ఉన్నాయి. ఈ ఆలయంలో 12 మంది ఆళ్వారులు, సాలగ్రామాలు, గర్భాలయం పైన పద్మవ్యూహం తో రాతితో చెక్కబడ్డాయి. వివరాల్లోకి వెళితే ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన అతి పురాతన ఆలయం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం గోదావరి నదితిరన ఉంది ఈ ఆలయం ప్రతి సవత్సరం వార్షికంగా హెూలీ కి మూడు రోజుల ముందు నుండి. దేవాలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఉత్సవాలు జరుగుతాయి. కొన్ని సంవత్సరాలుగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ యజ్ఞార్చకులు చక్రపాణి వాసుదేవాచార్యులు ,చక్రపాణి నరసింహమూర్తి చార్యులు లచేతుల మిదుగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, యజ్ఞము, ఆలయ బలిహరణం కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాలు అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యులు,మంత్రరాజం జానకిరామచార్యుల చే నిర్వహిస్తారు.

### అతి పురాతన ఆలయంగా గుర్తింపు



గోదావరిన తీర ప్రాంతంలో దాదాపు 500 సంవత్సరాల పైబడి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించినట్లు ఇక్కడి ఆలయ కట్టడాలు చూస్తే అర్థమవుతుంది మా పూర్వీకులు ఈ ఆలయం ప్రసిద్ధిని గురించి వివరించారు ఆలయంలో దర్శించిన వారికి ఎంతో ఆనందదాయకంగా ఉంటుంది.

**-చక్రపాణి నరసింహమూర్తి చార్యులు యజ్ఞ అర్చాకులు**

ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహ మండపం ,యజ్ఞ మండపము, కళ్యాణ మండపము, తులసి కోట, శివపార్వతుల ప్రతిరూపమైన రావి,వేప,ఉసిరి చెట్లు భక్తుల పుజలు అందుకుంటున్నాయి. ఈ ఆలయానికి కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి చెంది ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుండి బ్రహ్మోత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాలకు ఎర్పాట్లు పుర్తిచేసి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా చేశారు.

**బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోజువారి కార్యక్రమాలు ఇలా ఉన్నాయి...**

12/03/2025 బుదవారం ఉదయం ఎనిమిది గంటలకు ఆలయంలో గోదావరి జలాలతో అభిషేకాలు అనంతరం నిత్యవిధి ఆరాధనం,స్వస్తి వాచనం, దేవతామూర్తుల స్థాపనలు, అగ్ని ప్రతిష్ట, హెూమము, ధ్వజారోహణం, గరుడపెల్లి, ఆలయ బలిహరణం అనతరం నిథ్యవిది కార్యక్రమాలు

13/03/2025 గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ఆలయంలో గోదావరి జలాలతో అభిషేకాలు,స్వామి వారి ములవిరాట్ కు పులభిషెకం అనంతరం నిత్యవిధి ఆరాధనం,స్వస్తి వాచనం, దేవతామూర్తుల స్థాపనలు, హెూమము, నిత్య పూర్ణాహుతి ,బలిహరణం అనంతరం ఆలయ నిత్యవిది కార్యక్రమాలు

14/03/2025 శుక్రవారం ఎనిమిది గంటలకు గోదావరి జలలు, పంచామృత అభిషేకాలు స్వామి వారికీ నిర్వహించిన అనంతరం, నిత్యస్వస్తి వచనం ,యజ్ఞము పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం వెంకటేశ్వరస్వామి అలివేలుమంగా పద్మావతి అమ్మవారు గ్రామ ప్రదక్షణ ఎదుర్కోలు మహెూత్సవం అనంతరం కల్యాణ మండపంలో అలివేలు మంగమ్మ ,పద్మావతి శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి వారికీ అర్చకులు చేతుల మీదుగా కళ్యాణం జరిపీచబడుతుంది.అనతరం స్వామివారి భక్తులకు గ్రామఅభివృద్ధి కమిటీ, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం, రాత్రికి స్వామివారి రథము గ్రామంలో ఊరేగింపు ప్రదక్షిణ, అనంతరం అర్చకులకు పండితులకు సన్మాన మహెూత్సవ కార్యక్రమం జరుగనుంది.

### గ్రామస్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు



ప్రతి సంవత్సరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు హెూలికి మూడు రోజుల ముందు నుండి ప్రారంభమై హెూలితో ముగుస్తాయి. ఈ ఆలయంలో బ్రహ్మోత్సవాలు గ్రామస్తులు పూర్తి సహకారం తోపాటు, ప్రతి సంవత్సరం దాతల సహకారం ఉంటుంది. వచ్చే భక్తుల కోసం కమిటీ ద్వారా అన్ని ఏర్పాట్లను చేశాము.

**-బర్మా మల్లయ్య ఆలయ కమిటీ చైర్మన్**

### భక్తులకు కొంగు బంగారంగా వెంకటేశ్వరస్వామి



శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఐదు వందల సంవత్సరాల చరిత్ర ఉన్నట్లు పండితులు అంచవేశారు. ఈ ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నావారికీ వారు అనుకున్న కోరికలు నెరవేర్చే దేవుడిగా ప్రసిద్ధి చెందింది. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**-ఆలయ అర్చకుడు..మంత్రి రాజం శ్రీనివాసు చార్యులు**

# నిఖిల్ భరత్ విద్యార్థికి పిహెచ్‌డిలో పట్టా

**-జిల్లాలోని న్యూట్రిషన్ లో పి హెచ్ డి పొందిన ఏకైక మహిళగా నిలిచారు**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మార్చి 11 :** పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ నర్సరీ నుండి 10వ తరగతి వరకు విద్యను అభ్యసించారు. అభ్యసించిన ఎస్. రచన శ్రీ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి న్యూట్రిషన్ పరిశ్రమలో యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ను పొందారు. రైతు కుటుంబానికి చెందిన చురుకైన విద్యార్థి పాఠశాల దశ నుండి వ్యవసాయం పట్ల ఎక్కువ మక్కువ చూపించేవారు. కాగా పాఠశాలలో నిర్వహించిన ప్రతి సెమినర్స్ లో ఎప్పుడు వ్యవసాయం మీద మాట్లాడేవారు.తనకు వ్యవసాయంలో పరిశోదనలు చేసి ఆదునిక వ్యవసాయంలో ఇంకా ఎక్కువ ఉత్పత్తులను పెంచాలని తపనతో యం ఎస్సి అగ్రికల్చర్ చేసి అదే యూనివర్సిటీ నుండి పి హెచ్ డి చేసి జిల్లాలోనే న్యూట్రిషన్ లో పి హెచ్ డి పొందిన ఏకైక మహిళగా నిలిచారు. ప్రస్తుతం తాను నేషనల్ ఇన్ డిగ్రీ ఆఫ్ సీనియర్ రిసెర్చ్ సైంటిస్ట్ గా కొనసాగుతున్నారు. వీరు సాదించిన విజయానికి పాఠశాల ప్రిన్సిపాల్ వి బి మహర్షి అభినందిచారు. భావిష్యత్తులో ఇంకా ఎన్నో నూతన పరిశోధనలు చేసి న్యూట్రిషన్ అభివృద్ధికి ద్రోహదపడాలని ఆకాంక్షించారు. ఆమెను పాఠశాల విద్యార్థి దశ నుండి ప్రోత్సహించిన ప్రదానోపద్యాయురాలు సి హెచ్ అనిత ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దుబ్బవాడలో హిందూ ముస్లిం ఇఫ్తార్ విందు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మార్చ్ 11 :** పట్టణంలోని 26 వ వార్డ్ లో గుంటుక భూమయ్య ఆధ్వర్యంలో ఉపవాసం ఉన్న ముస్లింలకు ఇఫ్తార్ మరియు విందు కుల మతాలకు అతీతంగా చేయించడం జరిగింది.,ఈ కార్యక్రమంలో గుంటుకు భూమయ్య మాట్లాడుతూ మా వార్డ్ లో కుల మతాలకు అతీతంగా ముందు నుంచే అందరూ కలిసి మెలిసి ఉండటం సహజమే మా లాగ మనమందరం కలిసి ఉంటేనే మన దేశం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మహిళలు, 26 వార్డ్ కాంగ్రెస్ ఇన్చార్జి అబ్దుల్ షకీల్, రూహిత్,అబు సోహెల్, ఇమ్రాజ్, షాజెబ్,ఫైసల్,ఫర్హాన్, అషు, దిహబ్,రహన్, తదితరులు పాల్గొన్నారు.

## పసుపు రైతులు మహాధర్నా



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, మార్చి11 :** మెట్ పల్లి రైతు ఐక్యవేదిక నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం మెట్ పల్లి పట్టణంలో పసుపు రైతులు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైఠాయించారు.రైతులు మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పసుపుకు కనీస మద్దతు ధర15 వేల రూపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే మార్కెట్ ఇంటర్వేషన్ స్కీమ్ లో పసుపు పంటను కలుపాలని అన్నారు.ఈ మహాధర్నాలో జగిత్యాల జిల్లా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్టూడెంట్‌కి కంటి అద్దాలు పంపిణీ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,మార్చ్11 :** మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఈరోజు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్బి హెచ్ కె స్క్రీనింగ్ టీం ద్వారా స్టూడెంట్ కు జగిత్యాల హాస్పిటల్ లో కంటి పరీక్షలు నిర్వహించి కమిషనర్ చేతుల మీదుగా స్టూడెంట్ కి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి జుబేర్ డాక్టర్ అంజిత్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ ప్రగతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, టిఎంసి సోమిడి శివ, అశోక్, అనిల్, మెడికల్ ఆఫీసర్ అప్సాన్ నిషాత్ రాధా,ఫార్మసిస్ట్,సరిత ఏఎన్ఎం అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడిని కలసిన రాజేశంగౌడ్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 11 :** ప్రభుత్వ సలహాదారు కేశవరావును మంగళవారం హైద్రాబాద్లో మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ గోడిసెల రాజేశం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేశం గౌడ్ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్సీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ విషయమై సీఎం రేవంత్రెడ్డితో చర్చ జరుపుదామని కేశవరావు తెలిపినట్లు, సీఎం రేవంత్రెడ్డితో భేటికి అవకాశం లభిస్తుందని పేర్కొన్నట్లు రాజేశంగౌడ్ తెలిపారు.

# తెలంగాణకే తలమానికం ఎన్డీఎస్ఎల్

**-చక్కర కర్మగారాన్ని నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుంది**
**-ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ మర్చిపోయింది**
**-చెరుకు రైతుల కోసం ఉద్యమించేది బీజేపీ పార్టీ మాత్రమే**
**-బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని**
**-మెట్ పల్లిలో చెరుకు రైతులకు మద్దతుగా బీజేపీ మహాధర్నా**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మార్చి11 :** తెలంగాణకే తలమానికం ఎన్డీఎస్ఎల్ కర్మగారాలు అని బీజేపీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. మంగళవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన పిలుపు మేరకు మెట్ పల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి రైతులు, రైతు సంఘ ప్రతినిధులతో కలిసి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు గంటపాటు రహదారిపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు హాజరై మాట్లాడారు. 1947లోనే బోధన్ లో ఎన్డీఎస్ఎల్ కర్మాగారం ప్రారంభమైందన్నారు. కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2015లోలే ఆఫ్ ప్రకటించి మూసివేసారన్నారు. దీంతో సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోతున్నారన్నారు. కర్మాగారాలను అర్థంతరంగా మూసివేయడంతో చెరుకు రైతులకు ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కాగా 2013లోనే బీజేపీ ఆధ్వర్యంలో ముత్యం పేట చక్కర కర్మగారాన్ని తెరిపించాలని డిమాండ్ చేస్తూ మెట్ పల్లిలో రైతులతో కలిసి పార్టీలకతీతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం కర్మాగారం మూతపడడంతో చెరుకు రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి రెండు నవోదయ పాఠశాలలను మంజూరు చేయించిన ఘనత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దక్కుతుందన్నారు. ఒకటి కోరుట్ల నియోజకవర్గంలో, మరొకటి జగ్రాన్ పల్లిలో మంజూరు చేయించామని, కానీ అక్కడి బోధన్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా తాత్కాలికంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని అన్నారు. జగ్రాన్ పల్లిలో కాకుండా బోధన్ ఎమ్మెల్యే అవగాహన లేమితో బోధన్ షుగర్ ఫ్యాక్టరీ భూమిని కేటాయించారని, ఈ నిర్లక్ష్యానికి కారణంగా కేంద్ర ప్రభుత్వం తాత్కలికంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం నిలిపివేసిందన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా సుమారు పదివేల మంది కార్మిక, కర్షక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటు తాత్కాలికంగా ఆగిపోవడంతో విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి చెరుకు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే చక్కర కర్మగారాన్ని తెరిపించాలని, కర్మాకారానికి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ఆది నుంచి రైతుల సంక్షేమానికి బీజేపీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి చేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. ఆయన కృషి మేరకు పసుపు బోర్డును సాధించుకున్నామని, పసుపు రైతుల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, ధర్నా కార్యక్రమ కన్వీనర్, రాష్ట్ర నాయకులు ఏలేటి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా - సుఖేందర్ గౌడ్, నరేష్, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేపీ నాయకులు, రైతు సంఘం నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, గుంటుక సదాశివ్, వడ్డేపల్లి శ్రీనివాస్, పంచిరి విజయ్, రాజ్ పాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బింగి వెంకటేష్, దొనికెల నవీన్, డాక్టర్ వెంకట్ రెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, బొడ్ల నరేష్, గుగ్గిళ్ళ తుకారం గౌడ్, బొడ్ల ఆనంద్, పన్నాల రాఘవరెడ్డి, బొడ్ల గౌతమ్, జక్కుల జగదీష్, సదాశివ్, మహేష్, బొమ్మెల శంకర్, జుంగల ఆనంద్, రమేష్ యాదవ్, శ్రీనివాస్, సుంచు రణధీర్, రాజారెడ్డి, కొయ్యల లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, చెట్లపల్లి సాగర్, కలాల సాయిచందు, ఇట్యాల నవీన్, కుడుకల రఘు, కలిగోట శ్రీనివాస్,నాయకులు పాల్గొన్నారు.

# నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో సమస్యలు పరిష్కరించాలి

**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కాలనీవాసుల వినతి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 11 :** రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళు లేని పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ జగిత్యాల అర్బన్ కాలనీవాసులు పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జగిత్యాల అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీ పక్కన ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ వల్ల కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందని దీన్ని వేరే చోటికి తరలించాలని వారు ఎమ్మెల్సీని కోరారు. అలాగే నీటి సమస్య తీవ్రంగా ఉందని దీంతో కాలనీవాసులం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని, వేసవి కాలం మరింత జటిలం కాకుండా అధికారులకు తగు ఆదేశాలివ్వాలని వారు జీవన్ రెడ్డిని కోరారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశామని జగిత్యాల అర్బన్ కాలనీవాసులు స్వామీ, కిషోర్, గంగాధర్, శివాజీ, జే.శైలజ,ఖలీల్, జగిత్యాల అర్బన్ కాలనీవాసులు, కమిటీ సభ్యులు తెలిపారు.

# విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా పటిష్ట చర్యలు

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 11 :** విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని టిజి ఎన్పీడీసీఎల్ జగిత్యాల ఎస్ఈ సాలియా నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా విద్యుత్ ప్రగతి భవన్లో జిల్లాలోని డిఈలు, ఏఈలు, ఏడిలతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి వారికి నిర్దేశించిన హెడ్ క్వార్టర్స్ ఉండి రోజువారి లోడ్ను సమీక్షిస్తూ వినియోగదారులకు ఇబ్బందులు కల్గకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని డిఈలు,



ఏఈలు, ఏడిలు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ అవార్డుకు విద్యార్థుల ఎంపిక



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (11) :** ప్రభుత్వం ఏటా నిర్వహిస్తున్న ఇన్స్పైర్ అవార్డుల కార్యక్రమం లో భాగంగా 2024-2025 సంవత్సరం కొరకు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు మంగళవారం మండల విద్యాధికారి మధు తెలిపారు. మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల కోమటి కొండాపూర్ కు చెందిన 7 వ తరగతి విద్యార్థి ముక్కెర రనుషా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం కు చెందిన 6వ తరగతి విద్యార్థి దుబ్బాక ప్రగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షకొండ కు చెందిన 8 వ తరగతి విద్యార్థి ఆరెపెల్లి సాయి చందనలు వారి ఎగ్జిబిట్ లను గత సెప్టెంబర్ ఆన్లైన్లో పంపించగా, వీరి ఎగ్జిబిట్స్ ఉత్తమమైనవి గా ఎంపికచేసారని తెలిపారు. ఎంపికయిన ఒక్కో విద్యార్థికి రూ. 10 వేల చొప్పున బ్యాంకు ఖాతాలో వేయనున్నారు. ఈ నగదుతో గైడ్ టీచర్ మార్గదర్శకంలో ఎగ్జిబిట్స్ తయారుచేసి జిల్లా స్థాయిలో నిర్వహించే సైన్స్ ఫేర్ లో ప్రదర్శిస్తారని ఎం ఈ వో మధు పెర్కోన్నారు.

## బతికేపల్లి హనుమాన్ ఆలయంలో అన్నదానం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 11 :** మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి మనుమడు అన్షుల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బతికేపల్లి హనుమాన్ ఆలయంలో దిక్షా స్వాములు, ప్రజలకు అన్నదానం చేశారు. జగిత్యాల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి పరీక్షిత్ రెడ్డి - రోహితా దంపతుల కుమారుడు అన్షుల్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కొచ్చగట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు శోభారాణి, కరుణాకర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మాధవ చార్యులు, శ్రీనివాసా చార్యులు గోత్ర నామాధులతో అర్చనలు చేసి బర్త్ డే బాబు అన్షుల్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. అనంతరం పెద్ద ఎత్తున హాజరైన భక్తులు, ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎన్నం కిషన్ రెడ్డి, మల్లారెడ్డి,రాజేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు కృష్ణహరి,లచ్చయ్య, కిషన్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, రాజిరెడ్డి, మాధురి, మంజుల, ఆయాన్స్ రెడ్డి, ఆధ్విరెడ్డి, లింగారెడ్డి, నవీన్ రెడ్డి, పద్మా రావు, నిమ్మ రాజయ్య,డీలర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి భార్యకు గాయత్రి బ్యాంక్ చెక్కు అందజేత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 11 :** రోడ్డు ప్రమాదంలో మరణించిన కరీంనగర్ గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడు కెన్నరసారం తిరుపతి సతీమణి వెంకటలక్ష్మికి లక్ష రూపాయల భీమా మొత్తాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. కేశవపట్నం గ్రామానికి చెందిన తిరుపతి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా,నామిని అయిన అతని భార్య వెంకటలక్ష్మికి ఎల్ఎండి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ గొట్టె అశోక్, సీనియర్ ఆఫీసర్ వేముల విష్ణువర్ధన్, జూనియర్ ఆఫీసర్ ఉల్లంగుల అనిల్,బ్యాంకు అడ్వకేట్ కొరిమి ప్రవీణ్ కుమార్, కేశవపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొడిసల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మానవత్వమే అభిమతంగా

# మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ సేవలు

**-గ్రామీణ ప్రాంత మస్జిద్ల ఇమాంలకు ఇఫ్తార్ సామాగ్రి**
**-హీర ఫౌండేషన్ ద్వారా 120 గ్రామాల మస్జిద్ల ఇమాంలకు పండుగ బట్టలు..30 మారుమూల పల్లెల్లో ఇఫ్తార్ సామాగ్రి పంపిణీ**
**-ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ వెల్లడి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, మార్చి 11 :** మానవత్వమే అభిమతంగా మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇస్లామిక్ సాంప్రదాయ విద్యను అందించడానికి, సేవలంది స్తుందని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్ట్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ అన్నారు. మంగళవారం నగరంలోని రేకుర్తి శేఖాన్ నగర్ లోని మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్లో జిల్లాలోని మారుమూల 120 పల్లెల్లో, గ్రామాల్లో (పస్మాంద్ద ఇలాఖా) మస్జిద్లలో పని చేస్తున్న ఇమామ్లకు కుటుంబ సమేతంగా నూతన బట్టలు హీర ఫౌండేషన్ ద్వారా అందించ మన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మస్జిద్ ఇమామ్ లకు బియ్యం, వంట సామాగ్రితో పాటు 30 గ్రామాల్లో, మారుమూల పల్లెల్లో నివసించే పేద ముస్లింలను దృష్టిలో పెట్టుకుని ఇఫ్తార్ విందు కోసం పండ్లు, ఖారా, డ్రైఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ మారుమూల ప్రాంతాల్లో పేదలు ఇఫ్తార్ విందులు చేసుకోవడం కష్ట తరమని భావించి ఈ బృహత్తర యజ్ఞం మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గత 25 సంవత్సరాలుగా శ్రీకారం చుట్టింద న్నారు. పవిత్ర రంజాన్ మాసం దాన, ధర్మలా మాసమని, ధనికులపై పేదలకు హక్కు కల్పించిన ధర్మం ఇస్లాం మాత్రమే నన్నారు. ఈనెలలో ఉపవాస దీక్షలు పాటించే ఏవ్యక్తి కైనా మంచి నీళ్ల మొదలు పండ్లు, డ్రైఫ్రూట్స్, వంట సామగ్రి రూపంలో సాయం అందించే వారికి సైతం ఉపవాస దీక్షలు పాటించినంత పుణ్యం లభిస్తుందని మహానియ మహమ్మద్ ప్రవక్త సల్లం సెలవిచ్చారని చెప్పారు.ఏటా రంజాన్ మాసం సందర్భంగా, గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న మస్జిద్ ఇమాంలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హీర ఫౌండేషన్ కరీంనగర్ ఈబృహత్తర కార్యక్రమాన్ని దాతల సహకారంతో చేపట్టడం, తమకు ఈ పుణ్య కార్యంలో బాగస్వామ్యులు చేయడం సంతోషాదాయకమన్నారు. హీర ఫౌండేషన్ ద్వారా కరీంనగర్ నగర మున్సిపల్ డివిజన్లతో పాటు ఉమ్మడి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పల్లెల్లో సుమారు1400 కుటుంబాల్లో రంజాన్ వంట సామాగ్రి కిట్లను పంపిణీ చేశామని పేర్కొన్నారు. హీర ఫౌండేషన్ కరీంనగర్, మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు కరీంనగర్ శాఖలకు పెద్ద ఎత్తున జకాత్, సదా?త్, అతియా, ఫిత్రాల రూపంలో విరాళాలు అందించి మారుమూల ప్రాంతాల్లో నివసించే పేదలకు సాయం అందించే యజ్ఞం లో బాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు.మరిన్ని వివరాలకు 9346355306ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో హాఫిజ్ అహ్మద్ నియాజీ, హాఫిజ్ ఫరీదోద్దీన్, కలీం షరీఫ్, ముఖరం, రాఫె, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక బంద్‌తో ఆగిన ఇంటి నిర్మాణాలు సిసి రోడ్డు పనులు

**-ఇసుక తరలింపులకు అనుమతించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 11 :**
ఇసుక బంద్ తో ఆగిన ఇంటి నిర్మాణాలు సిసి రోడ్డు పనులు నిలిచిపోయి ఇబ్బందులు ఏర్పాడుతున్నాయని వెంటనే ఇసుక తరలింపులకు అనుమతులు ఇప్పించాలని కోరుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పేట మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు,అనంతరం అనుమతులు ఇప్పించాలని తహసీల్దార్ బోయిని రామచంద్రం కు వినతిపత్రం సమర్పించారు.భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో ఇసుక బంద్ చేయడం వలన మండల గ్రామాల్లో ఇంటి నిర్మాణ పనులు సిసి వర్కులు సంబంధించి నటువంటి ఇసుక పనులు ఆగిపోవడం వలన మండలంలో ఇసుక కొరతతో ఇబ్బందులు గురవుతున్నారు. ఇసుక ను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తహసీల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి టౌన్ అధ్యక్షుడు నంది నరేష్ బందరం లక్ష్మారెడ్డి బొమ్మాడి సామి కిరణ్ నాయక్ శ్రీనివాస్ రెడ్డి ఆంజనేయులు ప్రసాద్ రెడ్డి వంగల రాజు రవీందర్ నాయక్ నవీన్ నాయక్ పిట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులతో సహపంక్తి భోజనం చేసిన సుడా చైర్మన్

**-ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచడం వల్లే పౌష్టికాహారం అందించగలుగుతున్నాం**
**-ప్రిన్సిపాల్ నాణ్యత విషయంలో రాజీ పడొద్దు**
**-కాంట్రాక్టర్ అధిక లాభాపేక్ష లేకుండా నాణ్యమైన సరకులు అందించాలి**
**-పలు సూచనలు చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 11 :** నగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే బలహీన వర్గాల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థినులతో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు. ముందుగా వంటశాలలోని సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెస్ చార్జీలు పెంచడం వల్ల పౌష్టికాహారం అందించగలుగుచున్నామని గతంలో ఇటువంటి పరిస్థితి ఉండేది కాదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.భోజనం చేస్తూ విద్యార్థినులతో మెనూ పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ప్రిన్సిపాల్ నాణ్యత



విషయంలో రాజీ పడొద్దని కాంట్రాక్టర్ సరఫరా చేసే సరుకులు నాణ్యతతో ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని నరేందర్ రెడ్డి సూచించారు. చిన్న చిన్న లోపాలు గుర్తించామని వాటన్నిటిని సరిచేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన మెనూను నాణ్యతతో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మెండి చంద్రశేఖర్,మిరాజ్, జిల్లా ఎస్సీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్య,పెద్దిగారి తిరుపతి,కొట్టె ప్రభాకర్,కీర్తి కుమార్,అష్రఫ్ ఖురేషి,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంటర్ పరీక్షలకు 96.45 శాతం విద్యార్థులు హాజరు

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) మార్చి 11 :** పెద్దపల్లి జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం సంవత్సరం పరీక్షకు 96.45 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథ్స్ 1/ బాటనీ/ పోలిటికల్ సైన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (5845) మంది హాజరు కావాల్సి ఉండగా, (5638)మంది హాజరు కాగా,(207) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 96.45 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా జడ్జిని కలిసిన పోలీసు కమిషనర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 11 :** కరీంనగర్ నూతన పోలీసు కమీషనర్ గా భాదత్యలు తీసుకున్న గౌస్ ఆలం, మంగళవారం కరీంనగర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి. ప్రతిమని జిల్లాకోర్టులోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసారు.అనంతరం కమీషనరేట్ వ్యాప్తంగా కోర్టులో పెండింగ్ లో గల కేసుల వివరాలపై చర్చించారు.

## లోవోల్టేజి సమస్య లేకుండా చేస్తాం

**-ఎన్‌పిడిసిఎల్‌ఎస్ఈ మాధవరావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 11 :** పెద్దపల్లి జిల్లాలోని సమస్య లేకుండా బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా ఎన్పీడీసీఎల్ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ మాధవరావు అన్నారు. మంగళవారం రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామంలో నీ సబ్ స్టేషన్ లో 11 కెవి బ్రేకర్ 33/11లో అమర్చడం జరిగిందని మాధవరావు అన్నారు. పెద్దపల్లి జిల్లాల్లో సుమారు అన్ని సబ్టేషన్లలో బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిన వాటిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యు త్ సమస్యను తీర్చడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట మంథని ఏడిఈ ప్రభాకర్, ఏ ఈ మహేందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్ సతీష్ సీనియర్లైన ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ అపాసి నాగరాజు పటేల్, లైన్మెన్లు శ్రీనివాస్ బి శివకుమార్ రమేష్ ప్రభాకర్, మరియు లక్ష్మణ్ చందు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేసిన ఇసుక వేలం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో అక్రమ రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల ఇసక ను పట్టుకుని వాటి ఇసుక వేలం వేస్తున్నట్లు ఇబ్రహింపట్నం తహశీల్దార్ ప్రసాద్ మంగళవారం తెలిపారు.గురువారం వేలం పాటలో ఆసక్తి గల వారు ముందు గా దరవతు చేసి వేలం పాట లో పాల్గొనవచ్చునని తహసీల్దార్ పెర్కొన్నారు.

# 40 నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలి

**-వచ్చే నెలలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి**
**-ప్లాంట్ నిర్మాణానికి బి.హెచ్.ఇ.ఎల్. తో ఒప్పందం సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ , మార్చి 11 :** మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా సోమ వారం సాయంత్రం ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బి.హెచ్. ఇ.ఎల్.) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చు కుంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎల్.వి.సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బి.హెచ్.ఇ.ఎల్. నుంచి జనరల్ మేనేజర్ మరియు హెడ్ శ్రీ పార్థసారథి దాస్, జీఎం శ్రీ జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. గరిష్టంగా నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ శ్రీ పార్థసారథి దాస్ మాట్లాడుతూ.. సింగరేణి పవర్ ప్లాంట్ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

**ప్లాంట్ పూర్తయితే ఏటా రూ.300 కోట్ల లాభాలు...**

ఈ ఒప్పందం ప్రకారం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్ల (బి.టీ.జి.) ఏర్పాటుతోపాటు అన్ని రకాల సివిల్ తదితర అన్ని నిర్మాణాలను 48 నెలల్లో అనగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది.ప్రస్తుతం సింగరేణి సంస్థ 2016లో పూర్తయిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతం గా నడుస్తూ కంపెనీకి ప్రతి ఏడాది సుమారు 450 కోట్ల రూపాయల వరకు లాభాలను ఆర్జించి పెడుతుంది. ఇప్పటివరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ను రాష్ట్ర అవసరాలకు అందించింది. ఈ నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పలుమార్లు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కెల్లా అత్యధికంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీ.ఎల్.ఎఫ్.) సాధిస్తూ జాతీయస్థాయి లో గుర్తింపు పొందింది.ఈ ప్లాంట్ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇదే ప్రాంగణంలో సింగరేణి సంస్థ మరో యూనిట్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.దీనితో ఈ కొత్త ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో 300 కోట్ల రూపాయల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉంది. ఇది సింగరేణి ప్రగతికి ఎంతో దోహదపడుతుంది.

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**-జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 11 :** సింగరేణి సంస్థ రామగిరి మండలం సెంటినరీ కాలనీ పరిధిలోని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ వెనుక భాగంలో శుభ్రపరచడం, జోన్-2 లో నీటి పైప్ లైన్ కొరకు తవ్విన గుంతలు పూడ్చి, నల్లా కనెక్షన్లు తిరిగి ఇవ్వడం, క్వార్టర్స్ కు సున్నం, రంగులు వేయించడం, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్టీ-2 క్వార్టర్స్ పైభాగంలో మరమ్మతులు చేయించడం. అడ్రియాల లాంగ్ వాల్ గని ఉద్యోగులకు లాంగ్ బూట్లు ఇప్పించడం, లాకర్స్ సౌకర్యం కల్పించడం, అడ్రియాల లాంగ్ వాల్ గని లో క్యాప్ ల్యాంప్స్ విడిభాగాలను అందుబాటులో ఉంచడం, సబ్ స్టేషన్, ఫ్యాన్ హౌస్, ఫిల్టర్ బెడ్ లకు సెక్యూరిటీ గార్డులను నియమించడం, ఓసిపి-2 లో గ్రేడర్స్, డోజర్స్ ను అందుబాటులో ఉంచడం, జి.యం కార్యాలయానికి వివిధ సేవల కోసం వస్తున్న విశ్రాంత ఉద్యోగుల కోసం విశ్రాంతి గది, మరుగు దొడ్లను నిర్మించడం, అడ్రియాల లాంగ్ వాల్ నుండి వకీల్ పల్లి గని రహదారిలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం, ఓసిపి-1, ఓసిపి-2 లో గత మూడు సంవత్సరాలకు సంబంధించి జనరల్ మజ్దూర్ (హెమ్), ఇ.పి. హెల్పర్, గ్రీజర్ పదోన్నతులు కల్పించడం, సెంటినరీ కాలనీలోని మార్కెట్ సెంటర్, తెలంగాణ సెంటర్ లలో బస్ షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించడం లాంటి పది అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, ఎస్.విజయ్ రాఘవ, భాస్కర రాజు, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, విభాగాధిపతులు, అధికారులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, యం.వి. ఎన్.ఎ.చంద్రశేఖర్, కె.వి.రామారావు, మతీన్ హుస్సేన్, పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య తీర్చడానికే పొలంబాట

**-పెద్దపల్లి ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ. మాధవరావు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ , మార్చి 11 :** రైతుల విద్య సమస్య తీర్చడానికి పొలంబాట కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పెద్దపెల్లి జిల్లా ఎన్ పి డి సి ఎల్ ఎస్ ఇ మాధవరావు అన్నారు. మంగళవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంగళవారం ఎన్.పీ.డీ.సీ ఎల్ విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఎస్.ఈ కె. మాధవరావు మంథని డివిజన్ డీ.ఈ వి.ప్రభాకర్ మరియు ఏఈ. బేగంపేట , పొలం బాటలో పాల్గొని, రైతులతో ముచ్చటించారు. ఓవర్ లోడ్ తగ్గించడానికి ఈ ప్రాంతంలో నూతన వంద కే.వి ట్రాన్స్ఫార్ ను ఎస్.ఈ, డి.ఈ, ఏఈ లు కలిసి ప్రారంభించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి, రైతులకు రక్షణ చర్యలను అధికారులు వివరించారు. ప్రతి రైతు తొందరపడి విద్యుత్ విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దని వారు కోరారు. ముఖ్యంగా ఫ్యూజ్ పోయినప్పుడు విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, స్వతాగా ఫ్యూజ్ వేసుకోవద్దని వారు కోరారు. సర్వీస్ వైర్ కు జాయింట్ ఉండవద్దని కోరారు. నాణ్యతమైన కెపాసిటర్లు ఏర్పరచుకోవాలని కోరారు. పీవీసీ బాక్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులకు విద్యుత్ సమస్యలపై ఇబ్బందులు ఉంటే తమ ప్రాంతంలోని అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఈ కనకయ్య, రామగిరి ఏ.ఈ కే.మహేందర్ రెడ్డి,సబ్ ఇంజనీర్ కే.సతీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ ఏ నాగరాజు, లైన్ మెన్ లు ఏ శ్రీనివాస్, బి శివకుమార్, ఏ.ఎల్.ఎం లు రమేష్, ప్రభాకర్, అన్ మ్యాన్ లు జి చందు లక్ష్మణులు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిదైతే... రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుంది..

**-అభివృద్ధి పనుల పేరిట, ఆరు గ్యారెంటీలు, 420 హామీలు**
**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 11 :** కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నేడు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామాలకు ఈజీఎస్ నిధులే నేడు పెద్దదిక్కుగా మారాయని , గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి నిర్మాణం కోసం కేంద్రం సొమ్ము కేటాయిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎస్ పనులు తమ ఘనత అన్నట్టు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ కాంగ్రెస్ సోకులు పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం వీణవంక మండలంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన రహదారి నిర్మాణ పనులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేస్తుంద న్నారు. స్థానిక సంస్థలను,ముఖ్యంగా గ్రామపంచాయతీలను ఉత్సవ విగ్రహంల కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిం దని ఆయన దుయ్యబట్టారు. భారత దేశంలో స్థానిక సంస్థలకు, గ్రామ పంచాయతీలకు ప్రజా ప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేన న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా తీరుతో నేడు అనేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతు న్నాయని , గ్రామ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పనులే నేడు గ్రామాలకు శరణ్యంగా మారాయ న్నారు.గ్రామాల్లో మండలాల్లో అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహా రాజు ,ఆదిరెడ్డి,పెద్ది మల్లారెడ్డి గొడుగు వినోద్



శ్రీనివాస్ యాదవ్ దాసరి భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ కొండల్ రెడ్డి ముత్యాల రవీందర్ తిరుమల్ మారం తిరుపతిరెడ్డి హరీష్,ఉడుత కుమార్, కర్రె నాని, మోటం శ్రీనివాస్,పూదరి అనిల్, కర్ర రమణారెడ్డి, కొలి పాక శ్రీనివాస్ ,గూడపు శివ ప్రశాంత్ రాజు పాల్గొన్నారు.

# త్వరలో అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 11 :** సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం రోజున మండల మరియు పట్టణానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు ?38,04,408 /- రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన అనంతరం సుల్తానాబాద్ పట్టణంలోని 6వ, 7వ వార్డుల్లో రూ. 42 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీ ప్రకారం దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే 10 సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. త్వరలోనే అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే చరిత్ర సృష్టించింది అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

**-శ్రీ మహా మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, మార్చి 11 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహా మడేలేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ మడే లేశ్వర స్వామి సీతాలమ్మ శివపరివారము శ్రీ మహా సరస్వతి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను శ్రీ సుఖానంద నాథ దీక్ష నామాంకింతులు బ్రహ్మశ్రీ శ్రీ రాచర్ల రఘురామ శర్మ గారి ఆధ్వర్యం లో ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఈనెల 8,, 9, 10, 11 మంగళవారం వరకు కన్నులపండవగా జరిగాయి. మంగళవారం ఉదయం రజక సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఇంటికో బోనం ఎత్తారు గొల్లపల్లి నుండి పోచమ్మగుడి వరకు డప్పు చప్పులతో పోతరాజుల విన్యాసాలతో శివసత్తుల పూనకాలతో ఊరేగింపు పెద్ద ఎత్తున నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం మోడేలేశ్వర స్వామి ఆలయం వరకు మహిళలు ఇంటికో బోనం ఎత్తారు ఘనంగా నిర్వహించారు, ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు రజక సంఘం అధ్యక్షులు పెద్దూరి సాలయ్య ప్రతినిధులు పెద్దూరి అంజయ్య దేవరాజు దండు నరసయ్య కేశం పెల్లి దేవయ్య దండు ఎల్లయ్య కేశపల్లి సంజీవ్ పెద్దూరి అజయ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, మంగళవారం ఈ సందర్భంగా తీర్థ ప్రసాదాల వితరణ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. శ్రీ మహా మడేలేశ్వర స్వామి దేవాలయాన్ని ఆవరణలో నిర్మించిన శ్రీ మహా సరస్వతి మాతాను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు దోమ్మాటి నరసయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చా గౌడు, మూర్తి వెంకటేష్, గోగూరి శ్రీనివాస్ రెడ్డి ముచ్చ రాజిరెడ్డి, పందిళ్ళ సుధాకర్ గౌడ్,ముద్రకోళ సాయి ప్రేమ్, ప్రశాంత్ రెడ్డి,బిజెపి పార్టీజిల్లా అధ్యక్షు లు రెడ్డ వేయిన గోపి నాయకులు దాసరి గణేష్ పందిళ్ళ మధు,శాగ లక్ష్మణ్‌రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డిపేట సింగల్ విండో ప్రెసిడెంట్ గుండారపు కృష్ణారెడ్డి మాజీ జెడ్‌పిటి సి సభ్యులు చీటి లక్ష్మణరావు,సెస్ డైరెక్టర్ కృష్ణ హరి ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ లు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# కన్నులపండువగా నృసింహుని కళ్యాణం

**-గోవిందా నామస్మరణతో మారుమ్రోగిన క్షేత్రం**
**-వేలాదిగా తరలివచ్చిన భక్తులు**
**-ఏర్పాట్లు భేష్ అంటూ భక్తులు ఆనందం**





**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 11 :** నవ నరసింహ క్షేత్రం లో ఒకటైన పుణ్యక్షేత్రం,జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన వేడుకైన ముప్పురు స్వామివార్ల కళ్యాణ మహోత్సవం మంగళవారం వేలాది మంది భక్తజనం సమక్షంలో వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. శ్రీ మఠం స్థలం లోని నూతన వేదికపై శ్రీయోగానంద, శ్రీ ఉగ్రనరసింహస్వామి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవాన్ని గోధూళి సుమూహూర్తంలో భక్తుల కరతరధ్వనాల మధ్య ఘనంగా నిర్వహించారు.ప్రముఖ పౌరాణిక ప్రవచనకర్త బాచంపెల్లి సంతోష్ కుమార్ శాస్త్రి కళ్యాణ విశిష్టత వివరించారు. అంతకుముందు ఆస్థాన వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ నేతృత్వంలోని అర్చకులు స్వామివార్ల కళ్యాణమూర్తులను మంగళవాయిద్యాల మధ్య పుష్పాలంకరణ చేసిన నూతన కళ్యాణవేదిక పైకి తీసుకువచ్చారు. లోక కళ్యాణార్థం ఏటా నిర్వహించే ధర్మపురీశుల వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ మహోరీత్సవానికి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వామి వారల కళ్యాణానికి సాంప్రదాయం ప్రకారం మండలంలోని రాజారాం గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ , వెంగలాపూర్, గ్రామాల నుంచి భక్తులు స్వామివారికి తలంబ్రాలను తీసుకువచ్చారు. సాయంత్రం మూల విరాట్టులకు తిరుకళ్యాణం వైభవంగా నిర్వహించారు. జడ్జి లు నారాయణ, శ్యామ్ ప్రసాద్,దేవస్థాన కార్యనిర్వా హణాధికారి సంకటాల శ్రీనివాస్ జగి త్యాల డీఎస్పీ రఘుచందర్ నేతృత్వంలో ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వ ర్యంలో ఎస్సైలు, ఏఎస్ఐలు, ప్రత్యేక సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**-పిల్లలకు ఆకలి విలువ తెలియాలి - మొలుమురి శ్రీనివాస్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 11 :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి సంస్థ అర్జీ త్రీ , ఏపిఏ ఏరియాలోని అడ్రియాల గనిలో మల్టి జాబ్ వర్కర్ గా పనిచేస్తున్న తాడబోయిన కుమారస్వామి శ్యామల కూతురు శాన్విక జన్మదినన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోజుల్లో శుభకార్యాలకు హంగు ఆర్భాటాలకు పోకుండా సేవా కార్యక్రమాల వైపు ఆలోచించడం చాలా గొప్ప విషయమని, ఈతరం పిల్లలకు ఆకలి విలువ, కష్టంలో ఉన్న వారికి సేవ చేయడంలో ఉన్న సంతోషం విలువ తెలియాజేయాలి అప్పుడే సమాజంలో వాళ్ళు ఉన్నత పౌరులుగా రూపుదిద్దుకుంటారని తెలిపారు. దీనిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది యువత సేవా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,మేకల మారుతి యాదవ్, ఆసం తిరుపతి,మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చెరుకురసం ప్రారంభ కార్యక్రమంలో నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 11 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండులోని శ్రీ షిరిడి సాయిబాబా కమాన్ కు ఎదురుగా అమ్మ చెరుకు రసాన్ని మంగళవారం ప్రారంభించారు. నారాయణపురం గ్రామానికి చెందిన యువకుడు ఓరుసు రాజేందర్ అమ్మ చెరుకు రసాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి,అందె చంద్రయ్య,ఎలగందుల నర్సింలు, కొత్తపల్లి నర్సింలు ,దేవరాజు , ఆశయ్య , అనిల్ నాయక్, చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నేత సమద్ నవాబ్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 11 :** కరీంనగర్ జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గౌస్ ఆలం ను టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తామని సమద్ నవాబ్ చెప్పారు. పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన పసుపు రైతులు

**-మెట్ పల్లిలో పసుపు రైతుల మహాధర్నా**
**-పసుపు మద్దతు ధర కల్పించాలని డిమాండ్**
**-మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 11 :** తెలంగాణ రాష్ట్రంలో పచ్చ బంగారంలా బావించే పసుపు ధర రోజురోజుకి దిగజారడంతో జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో మంగళవారం ఇబ్రాహీంపట్నం, మల్లాపూర్,మెట్ పల్లి మండలాల రైతులు రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు నుండి పాత బస్టాండ్ చౌరస్తా వరకు వేలాదిగా రైతులు ర్యాలీగా వెళ్లి నిరసన చేస్తూ ధర్నా చేపట్టారు. పసుపు పండించే రైతులకు పెట్టుబడులు రాని పరిస్థితుల్లో ఎన్నో ఏండ్లుగా పసుపు బోర్డ్, మద్దతు ధర కోసం పోరాటం చేస్తున్న రైతులు పసుపు బోర్డ్ సాధించుకున్న బహిరంగ మార్కెట్ లో దిగజారుతున్న ధరలతో మండిపోయిన పసుపు రైతు మరోసారి రోడ్డెక్కి నిరసన తెలిపిన పరిస్థితి నెలకొంది.పసుపుకి 15000 మద్దతు ధర కల్పించాలని కోరుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో దిగివచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పసుపు రైతుల కోసం పోరాటం చేసిన ముత్యాల మనోహర్ రెడ్డి మరణించగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. అనంతరం రైతు నాయకులు మాట్లాడుతూ మార్కెట్ లో పసుపు కొనడానికి వ్యాపారులు ముందుకు రాకపోవడంతో నిజామాబాద్ వంటి మార్కెట్లలో రైతులు రోడ్డెక్కిన పరిస్థితి ఉందని ఇలాంటి పరిస్థితుల్లో పసుపు రైతులని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పసుపు పంటను మద్దతు ధరల పంటల జాబితా లో చేర్చి, పసుపుకి సైతం 15000 మద్దతు ధర ప్రకటించడం లేదా మద్దతు ధర లేని దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వేన్షన్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలుకు అనుమతి ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పసుపు పంట కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు మిట్టపల్లి తిరుపతి రెడ్డి,కర్నె రాజేందర్,రైతు సంఘాల నాయకులు మారు మురళీధర్ రెడ్డి,బందెల మల్లన్న, కొట్టాల మోహన్ రెడ్డి, వేముల కర్ణాకర్ రెడ్డి,చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి, ఎలిషా పాపన్న,రైతు సంఘాల పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# ముగ్గురు రౌడీ షీటర్ల అరెస్టు

**-ప్రభుత్వ అధికారిని బెదిరించి డబ్బులు వసూలు**
**-వివరాలు వెల్లడించిన సీఐ నిరంజన్ రెడ్డి**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 11 :** అక్రమ దందాలు చేస్తూ ప్రభుత్వ అధికారిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన రౌడీ షీటర్ ముఠాను అరెస్ట్ చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక మీడియా సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మెట్ పల్లీ పరిసర ప్రాంతాలలో అమాయకపు ప్రజలు, వ్యాపారులు,ప్రభుత్వ అధికారుల నుంచి గత కొంత కాలంగా అక్రమ మొరం, ఇసుక, సెటిల్ మెంట్ దందాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడిన రెంజర్ల అజయ్,బత్తుల భరత్,జెట్టి లక్ష్మణ్ నిందితులను అరెస్ట్ చేయగా ఎన్నం రమేష్ అనే మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు.వీరు గత కొంత కాలంగా ఒక ముఠాగ ఏర్పడి అమాయకపు ప్రజలను ఏస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరిస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుపగా రాజేశ్వరావుపేట్ గ్రామ శివారులో అక్రమంగా మొరం రవాణా చేయగా అడుకున్న ఇరిగేషన్ డిఈఈ లక్కంపల్లీ అరుణోదయ్, లస్మయ్యను ఏస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించి 1,10,000 ఫోన్ ద్వార 40,000 నగదు రూపంలో డబ్బులు ఇచ్చినట్లు తెలుపడంతో వారి బెదిరింపులు తట్టుకోలేక ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముగ్గురి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.నిందితులు నుంచి 80, 000 నగదు,రెండు ఫోన్లు స్వాధీన పరచుకుని తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు హాజరుపరుస్తమని ఇలాంటి అక్రమ దందాలు చేస్తూ బెదిరింపులకు పలుపడ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్ఐ అనిల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**-జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ప్రతిమ**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 11 :** మహిళలు ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలని జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ప్రతిమ అన్నారు. గెజిటెడ్ అధికారుల యూనియన్, నాన్ గెజిటెడ్ అధికారుల యూనియన్ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవన్లో మంగళ వారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా జడ్జి ప్రతిమ మాట్లాడు తూ మహిళలు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాలురతో సమానంగా బాలికలను పెంచి ఉన్నత చదువులు చెప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.చదువు తోనే సమాజంలో గౌరవం, గుర్తింపు వస్తాయని, ఉన్నత చదువులు చదవాలని బాలికలకు సూచించారు. మహిళలు ఏ రంగంలో ఉన్న బాధ్యతలు మర్చి పోవద్దని, అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు.

**అవకాశం సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

మహిళలకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటి పనులు, ఉద్యోగ విధులతో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఉన్నత చదువులు, ఆర్థిక అభివృద్ధి సాధిస్తే మహిళా సాధికారత వస్తుందన్నారు.

**మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు**

కార్యక్రమానికి ముందు మహిళా ఉద్యోగులకు టీఎన్జీవోభవన్లో ఆటల పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి సంగెమ్ లక్ష్మణరావు, ఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు మడిపల్లి కాళీ చరణ్, అర్ల రవీందర్ పాల్గొన్నారు.



# లక్ష్యాలు నిర్దేశించుకోవాలి



**-డైరెక్టర్ పి&పి కె.వెంకటేశ్వర్లు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 11 :** సింగరేణి సంస్థ ఆర్జీ2 ఏరియా ఉత్పత్తి ఉత్పాదకతపై డైరెక్టర్ ప్లానింగ్ & ప్రాజెక్ట్స్ కె.వెంకటేశ్వర్లు ఏరియా ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ముందుగా ఒసిపి-త్రీ మరియు వకీల్ పల్లి గని ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై యంత్రాల పని తీరు, పని స్థలాలు తదితర విషయాలు చర్చించారు.చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్ నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని, యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సంధించాలని డైరెక్టర్ ప్లానింగ్ & ప్రాజెక్ట్స్ కె.వెంకటేశ్వర్లు ఏరియా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఓసిపి3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, వకీల్ పల్లి గని ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, ఎస్ఓ టు జీఎం ఎం.రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (ఐఇ) మురళీకృష్ణ, డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజినీర్ చంద్రశేఖర్, డీజీఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, వకీల్ పల్లి గని మేనేజర్ రవికిరణ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ మరియు అన్నీ విభాగాల ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్యపై ముందస్తు చర్యలేవి?

**-అడుగంటుతున్న భూగర్భ జలాలు**
**-మరమ్మతులకు నోచుకోని చేతి పంపులు**
**-మంచినీటి బావుల్లో ఇంకుతున్న నీరు**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 11 :** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం పాశిగామ తోపాటు పలు గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి రోజు రోజుకు తీవ్రం అవుతుంది. వేసవి ప్రారంభం లోనే భూగర్భ జలాలుఅడగంటి పోతుండడం తో ఏప్రిల్, మేనెల లో తాగునీటి సమస్య మరింత తీవ్రం అయ్యే పరిస్థితి నెలకొంది. మిషన్ భగీరత పైపులైన్లు, లీకేజీ ల సమస్య తలెత్తడంతోమరమ్మ తులు చేస్తున్నట్లు, దీనితో పలు గ్రామాల్లో మిషన్ భగీరత తాగు నీరు అందడం లేదని తెలిసింది. పాశిగామ గ్రామంలో చేతిపంపు లు పనిచేయక ఎక్కడో ఒకదగ్గర పనిచేసే బోర్ వెల్ వద్ద మంచినీ టికోసం ప్రజలు ఇబ్బంది పడుతు న్నారు.పనిచేయని చేతిపంపుల ను మరమ్మతు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.వేసవి కాలంలో మంచి నీటి ఎద్దడి తలె త్తకుండా సంబంధిత అధికారు లు ముందస్తుచర్యలు చేపట్టక పోవడం విచారకరం. ఇప్పుడే ఎండలు మండిపోతున్నాయి. మరింత ఎండలు ముదిరితే భూగర్భ జలాలు మరింత అడు గంటి,మంచినీటిబావులు,చేతి పంపుల్లో నీరుఇంకిపోయి తాగు నీటి సమస్య తీవ్రం కానుంది. వర్షాలు సమృద్ధిగా కురిసినా, పక్కనే గోదావరి ఎల్లంపల్లిప్రాజె క్టు ఉన్నా వెల్గటూర్ మండలం లో మంచి నీటి కొరత ఏర్పడడం విచారకరం.మండలంలోని పలు గ్రామాల్లో చేతిపంపులు చేడిపో యి మరమ్మతుకు నోచుకోవడం లేదని వాటిని సంబంధితఅధికా రులు వెంటనేమరమ్మతులుచేప ట్టాలని ప్రజలుకోరుతున్నారు. మంచి నీటి ఎద్దడి తీవ్రం కాక ముందే సంబంధిత అధికారులు తగు చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.